RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 159 | గురువారం 22అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## వారి త్యాగాలను ఎప్పటికీ

# మరువబోం

- పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా కీలక నిర్ణయం
- ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం పని
- వారి త్యాగాల వల్లే ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు
- పరిహారంతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు
- ప్రాణాలు, ఆస్తుల రక్షణలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర వెలకట్టలేనిది
- పోలీసు అమరవీరుల కుటుంబాలకు రూ.2 కోట్ల వరకు పరిహారం
- హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి

**పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 150 మందికి పైగా పోలీసులు ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోమన్నారు. అమరవీరుల కుటుంబాలకు హోదాను బట్టి రూ.1 కోటి నుంచి రూ.2 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించే అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు.. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ తెలంగాణ సాధించిన జాతీయ గుర్తింపుపై బృందాన్ని అభినందించారు.**

విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసు సిబ్బంది త్యాగాలను గౌరవిస్తూ వారి కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియా పరిహారాన్ని గణనీయంగా పెంచినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉన్న పరిహారాన్ని హోదాను బట్టి రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లకు పెంచగా.. ఎస్పీలు, ఐపీఎస్ అధికారుల కుటుంబాలకు రూ.2 కోట్ల వరకు అందించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.







ఢిల్లీ హైకోర్టులో సీజేపీ నేతలకు

## చుక్కెదురు.. పిటిషన్ వెనక్కి..

సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. తమ జ్యుడీషియల్ కస్టడీని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక అంశాలను ప్రస్తావించగా.. వారు తమ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సుబ్రమోనియం ప్రసాద్.. చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించారు.

2




2

సీజేపీ నేతల పిటిషన్.. ప్రాన్స్

## అల్లర్లను ప్రస్తావించిన ఢిల్లీ హైకోర్టు

ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు..

## పిల్ల చేష్టలని కొట్టిపడేసిన బీజేపీ..



2

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు. ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్ఎస్ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి

## తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఖరారు

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు

2



భారత్‌ను టార్గెట్ చేయాలనే

## ఉద్దేశం మాకు లేదు: అమెరికా విదేశాంగ మంత్రి..

2



భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం అమెరికాకు లేదని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. సుంకాలు విధించడం, వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో భారత్-అమెరికా సంబంధాలపై ప్రభావం పడుతున్న సంగతి తెలిసిందే.

దసరా పండుగ వేళ బంధించిన 4

## పాలపిట్టలకు విముక్తి: సీపీ సజ్జనార్

దసరా పండుగ సందర్భంగా కొందరు స్వార్థపరులు బోనుల్లో బంధించిన తెలంగాణ రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'లకు హైదరాబాద్ నగర పోలీసులు విముక్తి కల్పించారు. పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, మొత్తం నాలుగు పాలపిట్టలను కాపాడినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. దసరా పండుగ నాడు పాలపిట్టను చూడటం శుభసూచకంగా భావించే సంప్రదాయాన్ని కొందరు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించారు. మూగజీవాలను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని ముందుగానే హెచ్చరించినా, కొందరు వాటిని పెడచెవిన పెట్టారు.



# ఢిల్లీ హైకోర్టులో సీజేపీ నేతలకు చుక్కెదురు.. పిటిషన్ వెనక్కి..

ఢిల్లీ,

సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాకు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. తమ జ్యుడీషియల్ కస్టడీని సవాల్ చేస్తూ వారు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక అంశాలను ప్రస్తావించగా.. వారు తమ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్నారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సుబ్రమోనియం ప్రసాద్.. చట్టబద్ధమైన ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులో ఉండగా నేరుగా హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని ప్రశ్నించారు. పూచీకత్తుల తిరస్కరణకు సంబంధించి బీఎన్ఎస్ఎస్ (దీచీూ) సెక్షన్ 414 కింద అప్పీల్ చేసుకునే అవకాశం ఉండగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద రిట్ పిటిషన్ దాఖలు చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే, గతంలో ఇచ్చిన బాండ్లను ఈ ఇద్దరు నేతలు ఉల్లంఘించారనే అంశాన్ని హైకోర్టు న్యాయమూర్తి ప్రస్తావించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించబోమని గతంలో ఇచ్చిన హామీని ఉల్లంఘించి, రెండోసారి నిరోధక చర్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ (రాజువీ) కఠినంగా వ్యవహరించి ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. కోర్టు లేవనెత్తిన ఈ సాంకేతిక, చట్టపరమైన అభ్యంతరాలు , ప్రశ్నల నేపథ్యంలో.. సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా తమ తరఫున దాఖలు చేసిన పిటిషన్‌ను స్వచ్ఛందంగా వెనక్కి తీసుకున్నారు.

# సీజేపీ నేతల పిటిషన్.. ఫ్రాన్స్ అల్లర్లను ప్రస్తావించిన ఢిల్లీ హైకోర్టు

ఇంటర్నెట్ డెస్క్:

జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపును సవాలు చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై నేడు విచారణ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనకు పోలీసు అనుమతుల వెనకున్న ఉద్దేశం నిరసనకారులను అడ్డుకోవడం మాత్రమే కాదని జస్టిస్ సుబ్రహ్మణ్యం నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. నిరసనల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకూడదన్న లక్ష్యం కూడా ఉందని పేర్కొంది. అక్టోబర్ 13న జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపేందుకు సీజేపీ నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రాంకా ప్రయత్నించడంతో వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ సందర్భంగా సోమవారం వరకూ తమకు విధించిన జ్యుడీషియల్ కస్టడీని బుధవారం వరకూ మళ్లీ పొడిగించడాన్ని దాస్, రాంకా కోర్టులో సవాలు చేశారు. పిటిషన్లపై విచారణ సమయంలో న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. జంతర్‌మంతర్ నిరసనలకు వేదిక కాదని ప్రభుత్వం ప్రకటించాక అక్కడకు దాస్, రాంకా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందని కోర్టు ప్రశ్నించింది. 'బారికేడ్ల ఏర్పాటు వెనుక ఒక లక్ష్యం ఉంది. మీరు వాటిని లెక్కచేయక ముందుకు వెళితే మిగతా వారూ అలాగే చేసే అవకాశం ఉంది. అలాంటి వారిని మీరు అదుపు చేయలేకపోవచ్చు' అని పేర్కొంది. 'ఇలాంటి పరిస్థితులను మనం విదేశాల్లో చూస్తున్నాము. మొదట విద్యార్థుల సారథ్యంలో మొదలైన నిరసనలు చివరకు తీవ్ర రూపం దాల్చాయి. భవనాలకు నిప్పు పెట్టడాలు, షాపుల్లో లూటీలు జరుగుతున్నాయి. ఇలాంటివి జరగకుండా ఉండేందుకే పోలీసు అనుమతులు ఉన్నాయి. వేరెవరైనా ఈ నిరసనల్లో చేరి మీ పేరు చెడగొట్టకుండా ఉండేందుకు పోలీసుల అనుమతులు ఉపయోగపడతాయి' అని కోర్టు పేర్కొంది. ఇక డీనోటిఫై చేసిన ప్రాంతంలో నిరసన చేపట్టిన వారిపై ఏ స్థాయిలో చర్యలు తీసుకోవాలనే అంశాన్ని తదుపరి పరిశీలిస్తామని కూడా కోర్టు తెలిపింది. ఈ సందర్భంగా దాస్, రాంకాల వయస్సులను అడిగి తెలుసుకున్న న్యాయస్థానం ఏయే వయసుల వారిని జెన్ జీ, మిలీనియల్స్‌గా పిలుస్తారని సరదాగా ప్రశ్నించింది.

# ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ తీవ్ర వ్యాఖ్యలు.. పిల్ల చేష్టలని కొట్టిపడేసిన బీజేపీ..

ఇంటర్నెట్ డెస్క్:

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఆర్ఎస్ఎస్ అనేది కేవలం పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ అని ఆరోపించారు. మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు స్పందించారు. రాహుల్ గాంధీకి సరైన అవగాహన లేదని, ఆయన వ్యాఖ్యలు పిల్లచేష్టలను తలపిస్తున్నాయని విమర్శించారు. ఆర్ఎస్ఎస్‌ను విమర్శిస్తూ రాహుల్ గాంధీ మంగళవారం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. 'ఆర్ఎస్ఎస్ అనేది మహిళలను పురుషుల ఆస్తిగా భావిస్తుంది. పూర్తిగా పురుషులతో కూడిన రాజ్యాంగ వ్యతిరేక సంస్థ. నేను శివ శక్తిని నమ్ముతాను. అందుకే ఆర్ఎస్ఎస్‌తో పోరాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. మరో విషయం ఏమిటంటే, ఆర్ఎస్ఎస్‌కు చెందిన చాలా మంది మహిళలు నా పక్షాన ఉన్నారు' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు చేసే ముందు ఆ సంస్థ గురించి అధ్యయనం చేయాలని మహారాష్ట్ర బీజేపీ ఎమ్మెల్యే రామ్ కదమ్ సూచించారు . మహిళల కోసం ప్రత్యేకంగా పనిచేసే విభాగం ఆర్ఎస్ఎస్‌కు ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా మహిళలు ఆ సంస్థ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు కూడా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఎంత ప్రాధాన్యం ఉందో ముందుగా సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అంతేకాకుండా, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఒక ఎంపీ విషయంలో కాంగ్రెస్ తీసుకున్న చర్యలపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థి ఖరారు

వరంగల్ జిల్లా:

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, ప్రచార వ్యూహాల సమన్వయం కోసం సయ్యద్ ఇస్మాయిల్‌ను ఎన్నికల కోఆర్డినేటర్, అబ్జర్వర్‌గా నియమించారు కవిత. ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం, ప్రచార కార్యక్రమాల పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించనున్నారు. దసరా సందర్భంగా అభ్యర్థి ప్రకటనతో పాటు ఎన్నికల బాధ్యతలనూ తెలంగాణ రక్షణ సేన ఖరారు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. రానున్న రోజుల్లో పట్టభద్రుల మద్దతు కూడగట్టేందుకు పార్టీ ఎలాంటి కార్యాచరణ చేపడుతుంది, అభ్యర్థి ప్రచారాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారన్నది మరింత ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రక్షణ సేన నుంచి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేరు ఖరారు కావడంతో వరంగల్-ఖమ్మం-నల్లగొండ రాజకీయాల్లో ఈ ప్రకటన చర్చనీయాంశంగా మారింది.

# వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోం

పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా కీలక నిర్ణయం

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం పని

వారి త్యాగాల వల్లే ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారు

పరిహారంతోపాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు

ప్రాణాలు, ఆస్తుల రక్షణలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర వెలకట్టలేనిది

పోలీసు అమరవీరుల కుటుంబాలకు రూ.2 కోట్ల వరకు పరిహారం

హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 150 మందికి పైగా పోలీసులు ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగాలను ఎప్పటికీ మరువబోమన్నారు. అమరవీరుల కుటుంబాలకు హోదాను బట్టి రూ.1 కోటి నుంచి రూ.2 కోట్ల వరకు ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించే అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు.. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ తెలంగాణ సాధించిన జాతీయ



గుర్తింపుపై బృందాన్ని అభినందించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోలీసు సిబ్బంది త్యాగాలను గౌరవిస్తూ వారి కుటుంబాలకు అందించే ఎక్స్‌గ్రేషియా పరిహారాన్ని గణనీయంగా పెంచినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గతంలో రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు ఉన్న పరిహారాన్ని హోదాను బట్టి రూ.1 కోటి నుంచి రూ.1.5 కోట్లకు పెంచగా.. ఎస్పీలు, ఐపీఎస్ అధికారుల కుటుంబాలకు రూ.2 కోట్ల వరకు అందించనున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 150 మంది పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల భద్రత కోసం పనిచేస్తున్నారని, వారి త్యాగాల వల్లే ప్రజలు ప్రశాంతంగా జీవించగలుగుతున్నారని అన్నారు. దేశం, సమాజం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను ఎప్పటికీ మర్చిపోబోమని స్పష్టం చేశారు. అమరుల కుటుంబాలకు పరిహారంతోపాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు కూడా అందించనున్నట్లు సమాచారం. పోలీసు భద్రతా నిధి నుంచి రూ.16 లక్షలు, పోలీసు సంక్షేమ నిధి నుంచి రూ.8 లక్షలు అదనంగా అందించనున్నారు. నిబంధనలకు అనుగుణంగా అర్హులైన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు, నివాస స్థలాలు, పిల్లలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు, బస్ పాస్‌లు కల్పించనున్నారు. పిల్లలకు వైద్య విద్యలో ప్రత్యేక రిజర్వేషన్లు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలోనూ తెలంగాణ పోలీసు శాఖ కీలక గుర్తింపు సాధించిందని రేవంత్ రెడ్డి వెల్లడిచారు. రాష్ట్రానికి చెందిన ఈగల్ తెలంగాణ బృందం జాతీయ స్థాయి డ్రగ్స్ నియంత్రణ సమీక్షలో ఏడు ప్రమాణాల ఆధారంగా 80 శాతానికి పైగా స్కోరు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈగల్ బృందాన్ని, డీజీపీ సీవీ ఆనంద్‌ను అభినందించారు. యువతను మాదకద్రవ్యాల ప్రభావం నుంచి రక్షించేందుకు సమన్వయంతో పనిచేయాలని పోలీసు శాఖకు సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర వెలకట్టలేనిదని ఈ సందర్భంగా సీఎం పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు వారి కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. పోలీసు సంక్షేమం, ప్రజా భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణకు సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతామని తెలిపారు.

# భారత్‌ను టార్గెట్ చేయాలనే ఉద్దేశం మాకు లేదు: అమెరికా విదేశాంగ మంత్రి..

ఇంటర్నెట్ డెస్క్:

భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం అమెరికాకు లేదని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో స్పష్టం చేశారు. సుంకాలు విధించడం, వీసా నిబంధనలను కఠినతరం చేయడంతో భారత్-అమెరికా సంబంధాలపై ప్రభావం పడుతున్న సంగతి తెలిసిందే. ఈ అంశాలపై ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న రూబియో స్పందించారు. అమెరికా వలస విధానంలో మార్పులు ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్నాయని, భారత్‌కు మాత్రమే పరిమితం కాలేదని తెలిపారు అమెరికా విధిస్తున్న సుంకాలు భారత్‌ను శిక్షించడానికి లేదా ఇరు దేశాల సంబంధాలను దెబ్బతీయడానికి ఉద్దేశించినవి కావని రూబియో చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా ఒత్తిడి తీసుకొస్తోందని, ఆ విదేశాంగ విధానంలో భాగంగానే కొన్ని సుంకాల నిర్ణయాలు ఉన్నాయని వివరించారు. అయితే ఇలాంటి చర్యల వల్ల భారత్ వంటి కీలక భాగస్వామ్య దేశాలతో ఆర్థిక సంబంధాలపై ప్రభావం పడే అవకాశం ఉందని అంగీకరించారు. భారత్‌తో సంబంధాలు అమెరికాకు ఎంతో ముఖ్యమని, ఈ విషయంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని రూబియో పేర్కొన్నారు. భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం ఖరారుకు చాలా దగ్గరగా ఉన్నామని రూబియో తెలిపారు. దీనికి నెలలు కాదు.. కొన్ని వారాలే పట్టవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే 99 శాతం పని పూర్తయిందని చెప్పారు. ఒప్పందం అమల్లోకి వచ్చిన తర్వాత ఎలాంటి అపార్థాలూ తలెత్తకుండా ప్రతి అంశంపై ఇరు పక్షాలు ఏకాభిప్రాయానికి రావాల్సి ఉందని వివరించారు. వాణిజ్య సంబంధాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడం రెండు దేశాలకూ ప్రయోజనకరమని ఆయన అభిప్రాయపడ్డారుఅమెరికా వీసా నిబంధనలను కఠినతరం చేయడంపై భారతీయుల్లో నెలకొన్న ఆందోళనలను రూబియో ప్రస్తావించారు ). ఈ మార్పులు భారత్‌కు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలు కావని స్పష్టం చేశారు. అమెరికా వలస వ్యవస్థలో ఉన్న లోపాలను సరిచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. అమెరికాకు వచ్చే వారు చట్టబద్ధమైన విధానాలను అనుసరించాలని పేర్కొన్నారు. కొన్ని వీసా విభాగాల్లో భారతీయ దరఖాస్తుదారుల సంఖ్య ఎక్కువగా ఉండటానికి రెండు దేశాల మధ్య సన్నిహిత సంబంధాలు, భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం కూడా కారణమని వివరించారు.

# దసరా పండుగ వేళ బంధించిన 4 పాలపిట్టలకు విముక్తి: సీపీ సజ్జనార్

హైదరాబాద్‌లో మూడు చోట్ల పోలీసుల దాడులు

నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ సజ్జనార్

జీవకారుణ్యమే నిజమైన భక్తి అని ప్రజలకు పిలుపు

వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి

దసరా పండుగ సందర్భంగా కొందరు స్వార్థపరులు బోనుల్లో బంధించిన తెలంగాణ రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'లకు హైదరాబాద్ నగర పోలీసులు విముక్తి కల్పించారు. పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, మొత్తం నాలుగు పాలపిట్టలను కాపాడినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు. దసరా పండుగ నాడు పాలపిట్టను చూడటం శుభసూచకంగా భావించే సంప్రదాయాన్ని కొందరు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించారు. మూగజీవాలను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని ముందుగానే హెచ్చరించినా, కొందరు వాటిని పెడచెవిన పెట్టారు. లంగర్‌హౌస్ బాపూఘాట్ వద్ద ఓ ఆలయం దగ్గర రెండు పాలపిట్టలను, ఛత్రినాక శ్రీ చిత్రగుప్త స్వామి ఆలయం వద్ద ఒకటి, మంగళ్‌హాట్ బాలాజీనగర్ ఆలయం సమీపంలో మరో పాలపిట్టను బోనుల్లో బంధించి ఉంచారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. తీవ్ర యాతనకు గురవుతున్న నాలుగు పాలపిట్టలను స్వాధీనం చేసుకుని, వాటిని కేబీఆర్ పార్క్ అటవీ శాఖ అధికారులకు సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటనలకు పాల్పడిన నిందితులపై అటవీ శాఖ అధికారుల సమన్వయంతో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సజ్జనార్ తెలిపారు. "స్వేచ్ఛగా ఎగరాల్సిన పక్షిని పండుగ పేరుతో బంధించి, తిండి, నీరు లేకుండా హింసించడం ఎవరికీ మంచిది కాదు. బోనులోని పక్షి ఆర్తనాదాలతో శుభం ఎలా కనిపిస్తుంది? జీవుల పట్ల కరుణ చూపడమే నిజమైన భక్తి కానీ, ప్రకృతిని బంధించడం కాదు" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ చర్యలను ఎవరూ ప్రోత్సహించవద్దని, వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే 18004255364, 9803338666 లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం: బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్

ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందన్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్

న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని ఆరోపణ

అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు

అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు సభలు, సమావేశాలు

రాహుల్ గాంధీ అధికార దాహంతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శ

కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్టులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు.

# వరంగల్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా ఆయుధ పూజ: పాల్గొన్న పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

(వరంగల్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 20, 2026)

మంగళవారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని వరంగల్ స్థానిక పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లోని ఆయుధ భాండాగార మందిరంలో వేద పండితుల ఆధ్వర్యంలో దుర్గామాత సన్నిధిలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సంప్రదాయబద్ధంగా ప్రత్యేక ఆయుధ పూజలు నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి సందర్భంగా ఈ పూజా కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. అనంతరం సాయుధ పోలీసు విభాగం, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగానికి చెందిన సిబ్బందితో కలిసి పోలీసు వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలోని ప్రజలందరికీ, పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు విజయదశమి శు



భాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. పోలీసు శాఖలో ఆయుధాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని, దసరా రోజున ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, అడిషనల్ డీసీపీ (క్రైమ్స్) బాలస్వామి, ఆర్మ్ రిజర్వ్ అడిషనల్ డీసీపీలు సురేష్, శ్రీనివాస్, ఆర్మ్ రిజర్వ్ ఏసీపీలు అంతయ్య, సురేంద్ర, రిజర్వ్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం సిబ్బంది మరియు పోలీసు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీలో జమ్మి చెట్టు పూజ: పాల్గొన్న చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

(సుబేదారి – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 20, 2026)



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సభ్యులు సుబేదారిలోని రెడ్ క్రాస్ భవన్ ఆవరణలో ఉన్న జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ శాశ్వత సభ్యులు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొని సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీకి చెందిన వాహనాలు మరియు పరికరాలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ.. విజయానికి నాంది విజయదశమి అని, ఈ పర్వదినం అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ. వి. శ్రీనివాస్ రావు, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు బాశెట్టి హరిప్రసాద్, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, పొన్నాల సంయుక్త మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హృదయపూర్వక అభినందనలు గద్వాల్ గోవింద్ గారు! రాజపేట గ్రామం అంబేద్కర్ కాలనీ యువకుడు వనపర్తి జిల్లా

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవలో సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ గా ఎంపిక కావడం మీ పట్టుదలకు మీ కష్టానికి, మీ ఆత్మవిశ్వాసానికి దక్కిన గొప్ప గౌరవం. ఈ విజయం వెనుక మీరు




ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవించిన అలసట, చేసిన త్యాగాలు, నిశ్శబ్దంగా భరించిన బాధలు ఎన్నో ఉన్నాయి. మిమ్మల్ని తక్కువగా అంచనా వేసిన పరిస్థితులే మీ పట్టుదలకు సాక్ష్యాలయ్యాయి. మీ కష్టమే మీ విజయానికి పునాది అయింది. మీ సహనమే మిమ్మల్ని ఈ స్థాయికి చేర్చింది. ఈ రోజు మీరు కేవలం ఒక లక్ష్యాన్ని సాధించలేదు; మీపై మీకు ఉన్న నమ్మకాన్ని, మీ లక్ష్యం పట్ల మీ నిబద్ధతను నిరూపించారుమీరు చేపట్టబోయే న్యాయమూర్తి బాధ్యతల్లో న్యాయం, సమానత్వం, రాజ్యాంగ విలువలకు పెద్దపీట వేస్తూ ఎంతోమందికి న్యాయంపై నమ్మకాన్ని కలిగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానుమీ ప్రయాణం ఎందరికో స్ఫూర్తి కావాలి. మీ విజయం మరెందరికో ధైర్యం కావాలి. మీ కలం న్యాయాన్ని పలకాలి. మీ తీర్పులు సమాజంలో న్యాయానికి, సమానత్వానికి ప్రతీకలుగా నిలవాలి మరోసారి హృదయపూర్వక అభినందనలు గద్వాల్ గోవింద్ గారు రాజపేట అంబేద్కర్ కాలనీ! మీ విజయం మాకు గర్వకారణం.

## పోలీసులు అమరవీరుల సంస్కరణ దినోత్సవం




సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సేవలకు స్మరించుకుంటూ వారికి శృతికివే మా నివాళులు

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం: వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత

(హనుమకొండ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 21, 2026)





అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హనుమకొండలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న అమరుల స్థూపం వద్ద వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, అమరవీరుల కుటుంబ సభ్యులు మరియు ఇతర అధికారులు పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ.. 1959 అక్టోబర్ 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల ధైర్యం, కర్తవ్యనిష్ఠ, అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీస్ శాఖ అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల నిర్మూలన వంటి అంశాల్లో పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధి నిర్వహణలో ఇప్పటివరకు 25 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది అమరులయ్యారని కమిషనర్ తెలిపారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసుల సేవలను ఎప్పటికీ మరచిపోలేమని, వారి త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరులందరికీ ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు గౌరవాభివందనాలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అమరుల కుటుంబాల సంక్షేమానికి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం అమరవీరుల కుటుంబ సభ్యులకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అడిషనల్ డిసిపి (అడ్మిన్) రాయల ప్రభాకర్ రావు, అడిషనల్ డిసిపిలు బాలస్వామి, సురేష్, శ్రీనివాస్, ఏసిపిలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




భయాలను తొలగించి...
విజయాలను కలిగించే...
ఆ శక్తి స్వరూపిణి ఆశీస్సులు..
అందరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ..
రాష్ట్ర ప్రజలందరికీ..
దసరా శుభాకాంక్షలు..
-- దుబ్బాక నరసింహా రెడ్డి
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

## ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తూ, స్టిక్కర్లు తొలగిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వైన్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి: కలెక్టర్‌కు వినతి

(ఆత్మకూర్ – అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 21, 2026)




ఆత్మకూర్ మండల పరిధిలోని వైన్ షాపుల్లో ఎంఆర్‌పి ధరలకు మించి అధిక ధరలకు విక్రయాలు జరుపుతూ, సీసాలపై ఉన్న ఎంఆర్‌పి స్టిక్కర్లు తొలగిస్తూ వినియోగదారులను దోచుకుంటున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఆత్మకూర్ కుందన వైన్స్ మరియు గుడెప్పాడ్ బాలాజీ వైన్స్ షాపుల్లో కూల్ డ్రింక్ బాటిళ్లు మరియు ఇతర వస్తువులపై రూ. 35 ఉండాల్సిన ఎంఆర్‌పి ధరను రూ. 50కి అమ్ముతూ నిబంధనలకు విరుద్ధంగా అదనంగా రూ. 15 నుండి రూ. 20 వరకు వసూలు చేస్తున్నారని, ఇందుకు సంబంధించిన వీడియో సాక్ష్యాలు కూడా స్పష్టంగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలను నిలువునా దోచుకుంటున్న ఈ వైన్ షాపులపై ఎక్సైజ్ మరియు సంబంధిత శాఖల అధికారులు వెంటనే ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. నిబంధనలు ఉల్లంఘించి అధిక ధరలు వసూలు చేస్తున్న ఆ వైన్ షాపులపై భారీ జరిమానాలు విధించడంతో పాటు తక్షణమే వాటిని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల హక్కులకు భంగం కలిగిస్తూ ఇల్లీగల్‌గా ఓవర్‌ఛార్జింగ్ చేస్తున్న యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకునేలా తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## ఏకలవ్యుడు విగ్రహావిష్కరణ పునర్నిర్మాణం ఆవిష్కరణ

ముఖ్య అతిథి కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలం పరడ. గ్రామం తేదీ 19– 10–2026. సోమవారం నాడు ఉదయం 12 గంటలకు పరడ గ్రామ అధ్యక్షుడు కోనేటి ఎల్లయ్య అధ్యక్షతన ఏకలవ్యుడు ఆవిష్కరించబడినది దీనికి ముఖ్య అతిథిగా పరడ గ్రామానికి చెందిన తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరైనారు పరడ గ్రామంలో ఏకలవ్యుడు విగ్రహం



పునర్నిర్మాణం ఘనంగా విగ్రహం ఓపెన్ చేయడం జరిగినది. కార్యక్రమంలో పరడ గ్రామానికి చెందిన ఎరుకల నాయకులు తోటి. ఏ పార్టీకి సంబంధం లేకుండా. పరడ గ్రామ ఎరుకల ప్రజలతోటి ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ అధ్యక్షుడు కోనేటి ఎల్లయ్య.కోనేటి యాదయ్య కిరాణా షాప్ కోనేటి నరసింహ చిన్న ఈదయ్య కోనేటి వెంకటయ్య. చిన్న ఈదయ్య కోనేటి తమ్మయ్య బయన్నకోనేటి వెంకన్న నరసయ్య కోనేటి నాగయ్య లింగయ్య కోనేటి శేఖర్ దుర్గయ్య కోనేటి సైదులు తమ్మయ్య కోనేటి భూమయ్య..కోనేటి ముత్తయ్య. మేరగుత్త వెంకటయ్య. కోనేటి యాదగిరి పాపయ్య నిమ్మ శెట్టి నరసయ్య కోనేటి యాదయ్య యాదయ్య పెద్ద ఈదయ నిమ్మ ల వెంకన్న. కోనేటి సత్తయ్య. కోనేటి. లచ్చయ్య ముత్తయ్య కోనేటి చంద్రమ్మ. కోనేటి ముత్తయ్య. కోనేటి మహేష్ తమ్మయ్య కోనేటి సైదులు తమ్మయ్య



రుద్రాక్ష లక్ష్మి. కోనేటి ఎల్లయ్య పెద్ద ఎల్లయ్య కోనేటి వెంకటేశ్వర్లు పెద్ద తమ్మయ్య కోనేటి సతీష్ పరడా గ్రామ మహిళా సంఘం నాయకులు భారీ ఎత్తున తరలించారు . తదితరులు పాల్గొన్నారు లితెలంగాణ ఎరుకల సంఘం. పరడగ్రామ కమిటీ శాఖ.కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

అన్వేషణేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పంజాబ్‌లో డ్రగ్ మాఫియా పంజా



పంజాబ్‌లో మాదకద్రవ్యాల పులిపంజా ఎన్నో జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తోంది. యువత దీనికి బానిసై చిత్తయిపోతుండగా, దీనికి వ్యతిరేకంగా ఉద్యమాలు సాగించే సాహసవంతుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రముఖ సామాజిక ఉద్యమనేత పర్వీందర్ సింగ్ ఝోటా మంగళవారం ఉదయం ఒక ఫార్మాసిస్ట్ చేతిలో హత్యకు గురికావడం తీవ్ర సంచలనం కలిగించింది. పర్వీందర్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు అతని తండ్రి ఒప్పుకోలేదు సరికదా, గురువారం రాష్ట్ర వ్యాప్తంగా సంపూర్ణ బంద్‌కు పిలుపు ఇచ్చారు. దాదాపు అన్ని వర్గాల నుంచి ఈ బంద్‌కు పూర్తి మద్దతు లభించింది. కాంగ్రెస్, బిజెపి, శిరోమణి అకాలీదళ్, వారిస్ పంజాబ్ దే వంటి రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు, మత సంస్థలు బంద్‌కు ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చాయి. పర్వీందర్ సింగ్ గతంలో మాదక ద్రవ్యాల బానిసైనవారే.ఆ వ్యసనాన్ని విడిచిపెట్టి పరివర్తనం చెందారు. మాదక ద్రవ్యాల అక్రమ విక్రయాలను అడ్డుకుంటేనే కానీ యువత బతుకులు బాగుపడవన్న లక్షంతో "ఫోర్స్" అనే సంస్థ ద్వారా ఉద్యమం చేపట్టారు. అక్రమంగా డ్రగ్స్ విక్రయిస్తున్న దృశ్యాలను తన మొబైల్ ఫోన్‌లో రికార్డు చేసి, వాటిని ఫేస్‌బుక్‌లో ప్రసారం చేసేవారు. ఈ విధంగా మంగళవారం ప్రత్యక్ష ప్రసారం చేస్తున్న సమయం లోనే ఆయన హత్య కూడా రికార్డు కావడం అత్యంత శోచనీయం. పంజాబ్‌లో ఈ సంఘటన ప్రజాగ్రహానికి దారి తీసింది. మరోవైపు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ మ్యాడ్ సంధు కూడా హత్యకు గురి కావడం వెనుక అంతర్రాష్ట్ర డ్రగ్ మాఫియా హస్తం ఉందని తెలుస్తోంది. ఈ రెండు సంఘటనల్లో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల పాత్ర కనిపిస్తోంది. ఒకవైపు స్థానికంగా మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారం విచ్చలవిడిగా సాగుతుండగా, మరోవైపు మాఫియా సిండికేట్లు నిర్భయంగా తమ జూలు విదిల్చి హత్యలకు పాల్పడుతున్నాయి.దీంతో ప్రజల భద్రత ప్రమాదంలో పడుతోంది. ఈ మాదక ద్రవ్యాల అక్రమ రవాణాలో పోలీసులు కూడా పాత్ర వహించడం, కొందరు పోలీసులు హత్యలకు గురికావడం ఆందోళన కలిగిస్తోంది. కేవలం రెండు వారాల వ్యవధి లోనే తర్న్‌తరన్, అమృత్‌సర్ జిల్లాల్లో ఇద్దరు అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు కాల్పులకు గురయ్యారు. పంజాబ్ పోలీస్ కానిస్టేబుల్ కరణ్ దీప్ సింగ్ పెద్ద మొత్తంలో హెరాయిన్‌తో పట్టుబడడం గమనార్హం. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, మాదక ద్రవ్యాల మాఫియా తన కార్యకలాపాలను కొనసాగిస్తూనే ఉంది. కానీ ప్రస్తుత ఆమ్‌ఆద్మీ ప్రభుత్వంపై శాంతిభద్రతల సంరక్షణలో వైఫల్యాలు తీవ్రంగా ఉన్నాయన్న విమర్శలు వస్తున్నాయి. 2025లో పంజాబ్ ప్రభుత్వం "యుద్ధ్ నషియాన్ విరుద్ధ్ " అనే ప్రణాళికతో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారులు 68,850 మందిని అరెస్టు చేసింది.అలాగే రూ. 319 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. అయితే ఇంతటితో సమస్య తీరిపోలేదు. ముఖ్యంగా యువతలో నిరుద్యోగం తదితర సమస్యలపై నిరాశా నిస్పృహలే మాదక ద్రవ్యాల బానిసత్వానికి దారి తీస్తున్నాయి. రాష్ట్రంలో ఉద్యోగాలు దొరకవని, విదేశాలకు వెళ్లడమే ఏకైక మార్గమన్న అభిప్రాయం ఎక్కువగా ఉంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతఖర్చయినా వెనుకాడకుండా విదేశాలకు పంపించాలన్న ఆలోచనలో ఉంటున్నారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్వేలో 201718 సంవత్సరంలో 10 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు గల పంజాబ్ జనాభాలో 1.28 శాతం మంది ఓపియాయిడ్ మాదక ద్రవ్యాలపై ఆధారపడే స్థితిలో ఉన్నారని తేలింది. ఛండీగఢ్ లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డెవలప్‌మెంట్ అండ్ కమ్యూనికేషన్ సంస్థ సరిహద్దు జిల్లా లకు చెందిన 1527 మందిపై చేసిన అధ్యయనంలో పంజాబ్‌లో మాదక ద్రవ్యాల బానిసలు 15 నుంచి 35 సంవత్సరాల మధ్యవయస్సు వారే అని బయటపడింది.అలాగే గ్రామీణ ప్రాంతానికి చెందిన వారిలో దాదాపు 70 శాతం మంది మత్తుకు చిత్తవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ సంక్షోభం నుంచి యువతను తప్పించడానికి పర్వీందర్ ఝోటా ఉద్యమం సాగించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువతలో చైతన్యం తీసుకు రావడమే కాకుండా, పలు గ్రామ పంచాయితీలతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా తీర్మానాలు చేయించారు. ఇవన్నీ డ్రగ్స్ మాఫియాకు అడ్డంకి కలిగించే చర్యలే. ఈ మాదక ద్రవ్యాల సమస్య అనేది కేవలం ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది అక్రమ ఆర్థిక వ్యవస్థ, గ్యాంగ్‌స్టర్ల నెట్‌వర్క్, సరిహద్దుల మీదుగా స్మగ్లింగ్, ఇవన్నీ టార్గెట్ చేసుకుని సాగించే హత్యలు, ప్రజల భద్రతలో లోపాలు వంటి అనేక తీవ్ర సమస్యలతో ముడిపడి ఉన్న తీవ్ర సామాజిక, చట్టపరమైన సమస్య. దశాబ్దాలుగా అనేక హింసాత్మక సంఘటనలను చూసిన పంజాబ్ మళ్లీ "చిట్టా వే" రోజుల నాటి పరిస్థితులకు వెళ్లకూడదని ప్రజలు ఆశిస్తున్నారు. ఆ రోజుల్లో హెరాయిన్, కొకైన్ వంటి మాదక ద్రవ్యాలు యువతకు సాధారణ అలవాటుగా మారాయి. రానున్న ఎన్నికలు భగవంత్‌మాన్ ప్రభుత్వానికి ఎన్నో సవాళ్లను తీసుకు రానుంది. అందుకనే ఆమ్ ఆద్మీ ప్రభుత్వం మాదక ద్రవ్యాలను అరికట్టడానికి రెండు విధాల ప్రణాళికలను రూపొందించింది. ఈ ప్రణాళిక ఎంతవరకు ఆచరణ లోకి వస్తుందో చెప్పలేం. పర్వీందర్ లాంటి సామాజిక ఉద్యమ నేతలు సాహసించి ప్రజాచైతన్యం రగిలిస్తేనే మాఫియా మహమ్మారిని అడ్డుకోగలుగుతారు. దీనికి అన్ని వర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభించవలసి ఉంది.

# నింగినంటిన బంగారం ధరలు

**ముంబయి :**

భారత మార్కెట్‌లో బంగారం ధరలు ఆకాశాన్ని అంటాయి. దేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో 10 గ్రాముల పసిడి ఏకంగా రూ.1,06,000 ఎగువన నమోదయ్యింది. అమెరికా అధిక టారిఫ్‌లకు తోడు డాలర్‌తో రూపాయి విలువ రికార్డ్ స్థాయిలో పతనం కావడం బంగారం ధరలకు ఆజ్యం పోస్తోంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం న్యూఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారంపై రూ.400 పెరిగి రూ.1,06,070కు చేరింది. 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం ధర రూ.1,05,200గా నమోదయ్యింది. గడిచిన ఏడు సెషన్లలో ఈ లోహం ధర ఏకంగా రూ.5,900 ఎగిసింది. 2024 డిసెంబర్ 31న రూ.78,950 వద్ద నమోదయిన బంగారం.. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.34.35 శాతం పెరిగింది. మంగళవారం కిలో వెండిపై రూ.100 పెరిగి రూ.1,26,100కి చేరింది. గడిచిన మూడు సెషన్లలో కిలో వెండిపై రూ.7,100 పెరగడం గమనార్హం. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ లోహం ధర ఏకంగా 40.58 శాతం ఎగిసింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి 89,700గా పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒక్క ఔన్స్ పసిడి ధర 3,477.41 డాలర్లకు చేరింది. అమెరికా టారిఫ్‌ల అనిశ్చితి, ఫెడ్ స్వతంత్రతపై ఆందోళనలు, వడ్డీ రేట్ల తగ్గింపు అంచనాలు, భౌగోళిక ఆందోళనలు బంగారు ధరలను పెంచాలని నిపుణులు భావిస్తున్నారు.



# అమెరికా నుంచి నిలిచిపోయిన ఆర్డర్లు

### ఆగిన వస్త్ర పరిశ్రమ ఉత్పత్తి
### ప్రమాదంలో నాలుగు లక్షల ఉద్యోగాలు
### దిక్కుతోచని స్థితిలో రొయ్య రైతులు
### ఇది మేల్కొలుపు కావాలి :రఘురాం రాజన్

**బిజినెస్ డెస్క్ :**

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా విధించిన అదనపు టారిఫ్‌ల ప్రభావం దేశంపై తీవ్రంగా పడుతోంది. బుధవారం ఉదయం నుండి 50 శాతం టారిఫ్‌లు అమలులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఆ టారిఫ్‌లు అమలులోకి వచ్చిన 24 గంటల్లోనే (గురువారం ఉదయానికి) అనేక రంగాలు తీవ్ర కుదుపునకు గురయ్యాయి. టెక్స్‌టైల్, ఆభరణాలు, ఆటోమొబైల్, సముద్ర ఉత్పత్తులు, ఫర్నీచర్, తోలు, సిరామిక్స్, కెమికల్స్, కార్పెట్స్ తదితర రంగాలకు మన దేశం నుండి ఎగుమతులు నిలిచిపోయాయి ఈ రంగాలకు అమెరికా నుండి ఆర్డర్లు నిలిచిపోయినట్లు సమాచారం. గురువారం సాయంత్రానికి గుజరాత్ సూరత్, తిరుప్పూర్, నోయిడాలోని వస్త్ర పరిశ్రమలలో ఉత్పత్తి ఆగిపోయింది. అభరణాలు, వజ్రాల తయారీదారులు నిలిచిపోయిన స్టాక్ విక్రయాలపై దృష్టి పెట్టడంతో తాత్కాలికంగా తయారీని తగ్గించారు. ప్రత్యామ్నాయ మార్కెట్లు చూడాలని ఈ రంగాలకు చెందిన వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదే మాదిరి పరిస్థితి మరికొద్దిరోజులు కొనసాగితే దేశ వ్యాప్తంగా మూడు లక్షలమంది ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదముందని అంచనా! కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ వర్గాలు వెల్లడించిన సమాచారం మేరకు అధిక టారిఫ్‌లతో 48.2 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.4 లక్షల కోట్ల) విలువైన ఎగుమతులపై ప్రభావం పడింది. రోజులు గడిచే కొద్ది ఇది మరింతగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ పరిస్తితి భారత్‌కు మేల్కొలుపు కావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మాజీ గవర్నర్ రఘురాం రాజన్ అన్నారు. "ఏ ఒక్క వాణిజ్య భాగస్వామిపైనా ఎక్కువగా ఆధారపడ కూడదు. అమెరికా వాణిజ్యం, పెట్టుబడులు, ఫైనాన్స్ అన్నింటినీ ఆయుధంగా మలుచుకుంటోంది." అని ఆయన అన్నారు.

### రొయ్యలపై 60శాతం..

రొయ్యలపై ట్రంప్ అదనంగా 50 శితం టారిఫ్ విధిస్తే ఆచరణలో అది 60శాతానికి చేరింది. 50 శాతం టారిఫ్‌లకు అదనంగా 5.76 శాతం కౌంటర్‌వెయిలింగ్ డ్యూటీ, 3.96 శాతం యాంటీ డంపింగ్ డ్యూటీలు చెల్లించాల్సి ఉండటమే దీనికి కారణం. రాష్ట్రంలో ఈ రంగంపై 40 లక్షల మందిదాకా ఆధారపడి ఉన్నారు. దేశం మొత్తంలో 241 అక్వా ఎగుమతిదారులుంటే.. అందులో 171 మంది ఆంధ్రలోనే ఉన్నారు. అమెరికా టారిఫ్‌లతో పెట్టుబడి కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని వీరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యామ్నాయం చూపాలని, దేశీయ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని వీరు కోరుతున్నారు.

### వస్త్రపరిశ్రమపై తీవ్ర ప్రభావం

అధిక టారిఫ్‌లు వస్త్ర పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ప్రధానమంత్రి మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. వస్త్ర పరిశ్రమ హబ్‌లుగా ఉన్న తిరుప్పూర్, సూరత్, నోయిడాలోని ఎగుమతి ఆధారిత టెక్స్‌టైల్, అప్పారెల్ యూనిట్లలో వాటి యాజమాన్యాలు తయారీని నిలిపివేశాయి. అమెరికాలో భారత ఉత్పత్తులు పోటీపడే పరిస్థితి లేదని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌ఐఇఒ) అభిప్రాయపడింది. భారతదేశ ఎగుమతుల అవకాశాలను ఇకపై వియత్నాం, బంగ్లాదేశ్ వంటి దేశాలు దక్కించుకోవచ్చని పేర్కొంది. భారత టెక్స్‌టైల్ ఎగుమతుల్లో మూడో వంతు ఒక్క అమెరికాకు వెళ్తున్నాయి. అధిక టారిఫ్‌లు దాదాపు రూ.72వేల కోట్ల విలువ చేసే ఎగుమతులపై ప్రభావం చూపాయి.

### డైమాండ్ పాలిషర్ల ఆదాయం 30 శాతం పతనం : క్రిసిల్

ట్రంప్ టారిఫ్‌లతో భారతీయ డైమండ్ పాలిషర్ల ఆదాయం 28-30 శాతం పడిపోనుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. రత్నాలు, ఆభరణాలపై విధించిన 50 శాతం సుంకాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో ఈ పరిశ్రమ ఆదాయం 28-30 శాతం మేర క్షీణించి 12.50 బిలియన్ డాలర్లకు పరిమితం కావొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం ఏడాది ఈ రంగం ఆదాయం 16 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ పరిశ్రమలో ఇప్పటికే తక్కువ మార్జిన్లు ఉన్నాయని.. అధిక టారిఫ్‌లు మరింత దెబ్బతీయనున్నాయని హెచ్చరించింది. భారతీయ పాలిష్డ్ డైమాండ్ పరిశ్రమ ఆదాయంలో 80 శాతం ఎగుమతుల నుంచే వస్తోందని.. అందులోనూ అమెరికా కీలక మార్కెట్‌గా ఉందని తెలిపింది.

### బంగ్లాదేశ్‌తోనూ పోటీ పడలేము : ఎఐపిసి

భారత్‌పై అమెరికా మోపిన అధిక టారిఫ్‌ల వల్ల బంగ్లాదేశ్, వియత్నాం లాంటి చిన్న దేశల ఉత్పత్తులతో పోటీ పడలేని పరిస్థితి నెలకొందనిపారిశ్రామిక వేత్తల సంఘం ఎఐపిసి ఆందోళన వ్యక్తం చేసింది. తమ క్లయింట్లు ఇతర దేశాల వైపు మొగ్గ చూపుతున్నారని, ఈ పరిస్థితి చిన్న తరహా వ్యాపారాలకు ఉపాధి నష్టాలు, ఫ్యాక్టరీ మూసివేతలు, ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని ఎఇపిసి హెచ్చరించింది.

### 6 శాతం దిగువకు జిడిపి.. : నొమురా

యుఎస్ చర్యలతో భారత జిడిపి అంచనాలు మించి పడిపోనుందని ఆర్థిక సంస్థలు హెచ్చరిస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ జిడిపి ఏకంగా 5.8 శాతానికే పరిమితం కావొచ్చని జపాన్‌కు చెందిన ఫైనాన్సియల్ సంస్థ నొమురా విశ్లేషించింది.ఇంతక్రితం ఈ అంచనా 6.2 శాతంగా ఉంది. ఆర్‌బిఐ ఏకంగా 6.5 శాతం వృద్ధిని అంచనా వేసింది. దీంతో పోల్చితే నొమురా అంచనాలు తీవ్ర ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయి.

### ఉద్యోగాలపై ప్రభావం ఇలా

అధిక టారిఫ్‌లు ఇలాగే కొనసాగితే లక్షలాది ఉద్యోగాలు ఊడిపోవచ్చని వివిధ ఏజెన్సీలు అంచనా వేశాయి. ఒక్క టెక్స్‌టైల్ రంగంలోనే లక్ష నుంచి 1.50 లక్షల ఉద్యోగాలు పోవచ్చని విశ్లేషిస్తున్నాయి. అదే జరిగితే ఆయా కుటుంబాలపై పరోక్షంగా ఆధారపడిన ఇతర రంగాలు తీవ్ర ప్రభావితం కానున్నాయి.

అన్వేషణేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# భారత్‌లో టెస్లాకు నిరాశ..!

**న్యూఢిల్లీ :**




అమెరికాకు చెందిన టెస్లా కంపెనీ భారత్‌లో ఆశించిన మేర ఆర్డర్లను పొందలేకపోయిందని సమాచారం. ఎలన్ మస్క్ ఆధ్వర్యంలోని ఈ కంపెనీకి ఇప్పటి వరకు 600 ఆర్డర్లు మాత్రమే వచ్చాయని రిపోర్టులు వస్తోన్నాయి. భారత్‌లో ఈ ఏడాది జులై మధ్యలో టెస్లా మోడల్ వై కార్‌ను 70,000 డాలర్లు (దాదాపు రూ.59 లక్షలు)కు విడుదల చేసిన విషయం తెలిసిందే. దీనికి 600 కంటే కొంచెం ఎక్కువ ఆర్డర్లు మాత్రమే వచ్చాయని బ్లూమ్‌బెర్గ్ న్యూస్ రిపోర్ట్ చేసింది. ఇది కంపెనీ అంచనాల కంటే చాలా తక్కువ. ఈ సంవత్సరం 350-500 కార్లను షిప్ చేయాలని భావిస్తోంది. మొదటి బ్యాచ్ యూనిట్లు షాంగై నుంచి ఈ నెలలో ప్రారంభంలో రానున్నాయని తెలుస్తోంది. డెలివరీలు ముంబయి, ఢిల్లీ, పూణే, గురుగ్రామ్ నగరాలకు మాత్రమే పరిమితం చేసింది.

# బంధన్ ఎంఎఫ్ నుంచి కొత్త ఫండ్

హైదరాబాద్ : బంధన్ మ్యూచువల్ ఫండ్ తొలిసారి సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్ అయినటువంటి బంధన్ బిఎస్ఇ ఇండియా సెక్టార్ లీడర్స్ ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ ఓపెన్ ఎండెడ్ స్కీమ్ బిఎస్ఇ 500 ఇండెక్స్‌లోని 21 రంగాల్లోని అగ్రశ్రేణీ మూడేసి చొప్పున కంపెనీలపై దృష్టితో పని చేస్తుందని పేర్కొంది. ఈ కొత్త ఫండ్ సెప్టెంబర్ 3 నుండి 17 వరకు తెరిచి ఉంటుందని వెల్లడించింది.



గౌరవ పెద్దలు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,తెలంగాణ రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ గుత్తా అమిత్ రెడ్డి గారు
దసరా ఉత్సవాల్లో భాగంగా ఉరుమడ్ల గ్రామంలోని తమ నివాసంలో మధ్యాహ్నం వరకు అందుబాటులో ఉంటారు.
కావున పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ఈ విషయాన్ని గమనించగలరు.
మీ
వనమా వెంకటేశ్వర్లు
గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు.

# ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ. మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు...

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (మీఫ్) గ్రామ నూతన కమిటీలో భాగంగా ఈరోజు శాలిగౌరారం





మండలం నా సొంత గ్రామం అడ్లూర్ గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ మీఫ్ గ్రామ నూతన కమిటీని ఎన్నిక సమావేశానికి సభ అధ్యక్షత వీ=రూ మండల ఇంచార్జీ మాచర్ల ప్రతాప్ మాదిగ వహించారు....

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీ=రూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ ముప్పై సంవత్సరాలు పోరాటం చేసి సాందించుకున్న వర్గీకరణ ఫలాలను అందుకునే దగ్గర వెనుకబాటు జరుగుతుంది కాబట్టి విద్యతోనే మన భవిష్యత్ ముడిపడి ఉంది మాదిగ విద్యార్థులు బాగా చదువుకొని రానున్న రోజుల్లో పెద్ద పెద్ద స్థాయికి పోయో విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు...

అడ్లూర్ గ్రామ మీఫ్ నూతన కమిటీ
అధ్యక్షులు :బోడ ఆదిత్య మాదిగ - ×త్వతీ 1ర్ఘుతీ
అధికార ప్రతినిధి:వల్దాస్ ప్రవీణ్ మాదిగ - ఐవస్త్రతీవవ (దీజూ)
ప్రధాన కార్యదర్శి:బోడ నవదీప్ మాదిగ -×త్వతీ 1ర్ఘుతీ
ఉపాధ్యక్షులు:బోడ రోహిత్ మాదిగ - ×త్వతీ 2అస్ఘుతీ
ఉపాధ్యక్షులు:బోడ లోకేష్ మాదిగ - ఐవస్త్రతీవవ 1ర్ఘుతీ
కోశాధికారి:బోడ ప్రదీప్
మాదిగ - 1౧ష్ట్ర
కార్యదర్శి:బోడ సుమధుర్ మాదిగ - శ్రీష్ట్ర
కార్యదర్శి:బోడ పవన్ కుమార్
మాదిగ -1౧ష్ట్ర

ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనిషి బోడ దేవయ్య మాదిగ గ్రామ వార్డు మెంబర్స్ బోడ సైదులు పోలే వినోద్, వీ=రూ మండల ఉపాధ్యక్షులు కుశనపెల్లి వినయ్ గ్రామ వీ=రూ, మీఫ్ గ్రామ నాయకులు బోడ నరేందర్ మాచర్ల వెంకన్న బోడ నవీన్ రాజ్ బోడ నవీన్ బోడ బద్రి, గుండ్లపల్లి ప్రవీణ్, మాచర్ల సందీప్, బోడ సతీష్, అజయ్, బోడ రవి బోడ నరేష్, మాచర్ల నాగరాజు మాచర్ల అశోక్ మాచర్ల పద్మయ్య,బోడ జాయ్ బోడ నర్సయ్య బండారు వెంకన్న బట్ట దానయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.


సమాజ శ్రేయస్సు కోసం .. అనునిత్యం పాటుపడుతూ ..శాంతి భద్రతల పరిరక్షణలో జీవితాన్ని అర్పించి, విధి నిర్వహణలో వీర మరణం పొందిన పోలీస్ అమరవీరులకు జోహార్లు.

వేముల వీరేశం
ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసన సభ్యులు







శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలొడ్డి పోరాడిన పోలీస్ అమరుల సేవలను జాతి ఎన్నటికీ మరువదు అమరుల స్ఫూర్తితో పోలీసు ఉద్యోగులు తమ విధి నిర్వహణకు పునరంకితం కావాలని ఆకాంక్షిస్తూ విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాము.




ఈరోజు గద్వాల పట్టణానికి నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎం శ్రీనివాస్ ఎస్సై గారిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ మల్ల శ్రీనివాస్ గారు మరియు మాజీ జెడ్పిటిసి ఎల్కూరు భాస్కర్ గారు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అశోక్ మాదిగ కన్నయ్య మాదిగ గారులు కలిసి శాలువా బొకేతో సత్కరించడం జరిగింది. వారు ఎస్ఐ గారితో మాట్లాడుతూ గద్వాల పట్టణంలో శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల పై చర్చించడం జరిగింది..

# అనుబంధ సంఘాల బలోపేతంతోనే కాంగ్రెస్ పార్టీకి బలం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**(ఆత్మకూర్ - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 21, 2026)**

అనుబంధ సంఘాల బలోపేతంతోనే కాంగ్రెస్ పార్టీ బలంగా ఉంటుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే నివాసంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకెళ్లేందుకు మరియు పార్టీని బలోపేతం చేసేందుకు యూత్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలైన ఎన్ఎస్ యుఐ, సోషల్ మీడియా కమిటీలను గ్రామగ్రామాన వేసి వాటిని మరింత బలోపేతం చేయాలని యూత్ కాంగ్రెస్ నేతలను ఆదేశించారు. ప్రతి గ్రామంలో అందరూ యూత్ కాంగ్రెస్ నేతలకు సహకరించి, ఏకగ్రీవంగా అనుబంధ సంఘాల కమిటీలను వేసుకొని పార్టీని బలోపేతం చేయాలని కోరారు. గురువారం నుంచి పరకాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అనుబంధ సంఘాల కమిటీలను యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ సమక్షంలో ఎన్నుకోవాలని తెలిపారు. పరకాల నియోజకవర్గంలోని కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ అభిమానులు అందరూ సమిష్టి కృషితో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు.

# పోలీసు అమరవీరుల సేవలు చిరస్మరణీయం: ఎస్ఐ వీరభద్రరావు

(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 21, 2026)

ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని దామెర ఎస్ఐ వీరభద్రరావు పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అమరుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరభద్రరావు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం పోలీసులు నిరంతరం అంకితభావంతో కృషి చేస్తారని తెలిపారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తూ, దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల సేవలను స్మరించుకోవడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అమరవీరుల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, వారి కుటుంబాల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు.




పోలీసు అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ప్రజలకు నిస్వార్థంగా సేవలందించాలని కోరారు. సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు కూడా పోలీసులకు సంపూర్ణంగా సహకరించి భాగస్వాములు కావాలని ఎస్ఐ వీరభద్రరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు




చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి
ప్రతి ఇంటా సంతోషాల సిరులు విరియాలి
ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు ఆనందాలు వెల్లివిరియాలి
మీ ఆశలు నెరవేరి, మీ జీవితాల్లో విజయాలు వెలుగులు నింపాలి
ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలకు, కొత్త విజయాలకు నాంది కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ
మీకు మీ కుటుంబ సభ్యులందరికీ దసరా శుభాకాంక్షలు
మీ గడ్డం సాగర్ రెడ్డి
డిసిసి ప్రధాన కార్యదర్శి నల్గొండ జిల్లా

# దేశ భద్రతకు కవచంగా నిలిచి, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది




వారి సేవలను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను
నేనావత్ దేవరన్ నాయక్
యువనేత దేవరకొండ


# దామెరలో పీఎస్ శ్యామల బేకరీ ప్రారంభం: పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**(దామెర - అన్వేషనేత్రం దినపత్రిక, అక్టోబర్ 21, 2026)**

హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'పీఎస్ శ్యామల బేకరీ'ని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా బేకరీ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. వ్యాపార రంగంలో కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందిస్తూ, మంచి పురోగతి మరియు అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో దామెర గ్రామ సర్పంచ్ గరిగె కల్పనా కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ బాత్తిని రాజు, మాజీ ఎంపీటీసీ కృపాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము, మాజీ వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, పోలుసాని శ్రీనివాస్ రెడ్డి, పోలుసాని ఇంద్రారెడ్డి, వార్డు సభ్యులు మిరియాల రజిత, రవి, వేల్పుల ప్రసాద్, నక్క రాజేందర్, వేల్పుల ప్రశాంత్, ఆలేటి లింగయ్య, రావుల స్వామి, వేల్పుల శ్రీనివాస్, మెరుగు కుమార్, మెరుగు సంతోష్, సోనబోయిన కిరణ్, కిషోర్, ఆనందం, వేల్పుల చిరంజీవి మరియు స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఓరుగల్లులో రాష్ట్రస్థాయి వైభవం రామలీల మైదానంలో దసరా మహోత్సవం అదుర్స్





మిర్యాలగూడ

ఈరోజు మిర్యాలగూడ పట్టణంలో ఆత్మీయ మిత్రుడు పెట్రోల్ బంక్ డీలర్ అయినా ముక్కపాటి శ్రీనివాసరావు గారు మృతి చెందడంతో వారి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి అంతక్రియలో పాల్గొన్న పెట్రోల్ బంకు డీలర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దైదరవీందర్ పెట్రోల్ బంక్ డీలర్స్ కల్వకుంట్ల విజయ్ కుమార్ రావు శ్రీనివాస్ పూర్ణచంద్రరావు సంతోష్ శ్రీను హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నాయకత్వం వర్ధిల్లాలి




నేడు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా దేశం కోసం రాష్ట్రం కోసం ప్రజల క్షేమం కోసం నిరంతరం తమ తమ ప్రాణాలను పణంగా పెట్టి నిస్వార్థమైన సేవలు అందిస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీస్ అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ కమిటీ పక్షాన ఘనమైన నివాళులు అర్పిస్తూ

మీ

డాక్టర్ జి బి ఎం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ,జాతీయ ఉద్యమ నేత

## దసరా సెలువుల్లో గ్రామ,మండల కేంద్రంలో ఎమ్ ఎస్ ఎఫ్ నిర్మాణాలకై శ్రమించండి

ప్రతి ఒక్కరూ ఎవరికి వారు షెడ్యూల్ వేసుకొని ఈ రోజు సోషల్ మీడియాలో పెట్టాలి

జాతి సమగ్రభివృద్ధి, పీడిత వర్గాల పురాభివృద్ధి, సమ సమాజ నిర్మాణం ఎమ్ ఎస్ ఎఫ్ ను శక్తివంతం చేయడం మీద ఆధారపడి ఉంది

మన ఉద్యమంలో భాగంగా మనకున్న సంఘాల్లోఎదిగిన నేత లందరూ ఎమ్ ఎస్ ఎఫ్ ను శక్తివంతం చేయడం మీదనే ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

ఎమ్ ఎస్ ఎఫ్ గ్రామ మండల నిర్మాణం కై రేపటినుండి మొదటి 5 రోజులు అతి ముఖ్యమైనవి. మిగిలిన 5 రోజులు కూడా ముఖ్యమైనవే

అనుక్షణం శ్రమించండిఎమ్ ఎస్ ఎఫ్ ను నిర్మించండి

తపనతో పని చేయండి ఎమ్ ఎస్ ఎఫ్ ను శక్తివంతం చేయండి

మీ

పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ గారు




### 20 వేల మందికి పైగా ప్రజల సమక్షంలో రావణ దహనం.. ప్రభుత్వ శాఖల సమన్వయం, అఖిలపక్ష ఐక్యతతో విజయవంతమైన వేడుకలు

### ఎమ్మెల్యే నాగరాజు పర్యవేక్షణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఉత్సవ కమిటీ

వరంగల్, ఎనుమాముల





ఓరుగల్లు నగరంలోని ఎనుమాముల 14వ డివిజన్ రామలీల మైదానంలో దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా మహోత్సవం అత్యంత వైభవంగా, ప్రజల విశేష భాగస్వామ్యంతో విజయవంతమైంది. రాష్ట్రస్థాయి కార్యక్రమాలకు దీటుగా ఉత్సవాలను నిర్వహించాలనే సంకల్పంతో కమిటీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సుమారు 20 వేల మంది ప్రజలు వెలుగుజిలుగుల మధ్య ఉత్సవాలను తిలకించగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించిన రావణ దహనం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

ప్రణాళికాబద్ధమైన నిర్వహణ ప్రభుత్వ శాఖల సమన్వయం

భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనే కార్యక్రమాల నిర్వహణలో ప్రజా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర వైద్య సేవలు, అగ్నిప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రత, మౌలిక సదుపాయాలు కీలకమనే అంశాలను దృష్టిలో ఉంచుకుని దసరా ఉత్సవ కమిటీ సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగింది. పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు భవనాల శాఖ =ఒదీ ఇరిగేషన్ శాఖ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ +ఔవీజ తదితర శాఖల సేవలు, సహకారాన్ని సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేపట్టింది.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సేవలు అందుబాటులో ఉండేలా అంబులెన్స్ సదుపాయాలు, రవాణా ఏర్పాట్లు, మైదాన నిర్వహణ, వేదిక, మైక్, సౌండ్ సిస్టమ్, రావణసురుడి బొమ్మకు సంబంధించిన ఏర్పాట్ల వరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. అవసరమైన అదనపు ఏర్పాట్ల కోసం టెండర్ ప్రక్రియ ద్వారా నిధులు వెచ్చించి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసింది.

ఎమ్మెల్యే నాగరాజు పర్యవేక్షణ కమిటీకి ప్రత్యేక ప్రోత్సాహం

ఈ దసరా మహోత్సవం విజయవంతం కావడంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక చొరవ, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ, అవసరమైన సూచనలు కీలకంగా నిలిచాయని ఉత్సవ కమిటీ పేర్కొంది. ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ, వేడుకలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలనే లక్ష్యంతో కమిటీ ముందుకు సాగేందుకు ఎమ్మెల్యే అందించిన సహకారం అభినందనీయమని తెలిపింది.ఈ సందర్భంగా గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు గారికి కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.

అఖిలపక్ష ఐక్యత ఉమ్మడి కార్యాచరణతో విజయవంతం

ఒక భారీ ప్రజా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సమష్టి కృషి, పరస్పర సహకారం, బాధ్యతాయుతమైన నిర్వహణ ఎంత ముఖ్యమో రామలీల మైదానం దసరా మహోత్సవం చాటిచెప్పింది. డివిజన్ స్థాయిలో ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగిన ఉత్సవ కమిటీ కార్యవర్గం, అఖిలపక్ష నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ కార్యక్రమం విజయవంతానికి కృషి చేశారు.ఈ సందర్భంగా కమిటీ కార్యవర్గ సభ్యులు, అఖిలపక్ష నాయకులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అతిథులు, పాత్రికేయులు, దాతలు, ఇంటెలిజెన్స్ సిబ్బంది, వాలంటీర్లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందికి ఉత్సవ కమిటీ , ఓరుగల్లు ప్రజానికానికి హృదయపూర్వక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తోంది.

పారదర్శకతకు ప్రాధాన్యం వచ్చే ఏడాది మరింత ఘనంగా ఉత్సవాలు

ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైన ఈ వేడుకల్లో ఏవైనా లోటుపాట్లు చోటుచేసుకుని ఉంటే వాటిని నిర్మాణాత్మక సూచనలుగా స్వీకరిస్తామని కమిటీ తెలిపింది. నిర్వహణలో తెలిసీ తెలియక ఏవైనా పొరపాట్లు జరిగి ఉంటే పెద్ద మనసుతో అర్థం చేసుకుని ఆశీర్వదించాలని ప్రజలను వినమ్రంగా కోరింది.అలాగే దసరా ఉత్సవాలకు సహకరించిన దాతల విరాళాలు, నిర్వహణకు సంబంధించిన ఆదాయ, వ్యయ వివరాలను పారదర్శకంగా తెలియజేస్తామని కమిటీ స్పష్టం చేసింది. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, ఈ ఏడాది అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, వచ్చే ఏడాది మరింత మెరుగైన ప్రణాళికతో, విస్తృత సమన్వయంతో, పటిష్ఠమైన ఏర్పాట్లతో దసరా మహోత్సవాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తామని వెల్లడించింది.ప్రజల భాగస్వామ్యం.. ప్రభుత్వ శాఖల సమన్వయం.. అఖిలపక్ష ఐక్యత.. పారదర్శక నిర్వహణ రామలీల మైదానం దసరా మహోత్సవ విజయానికి ఇవే ప్రధాన బలాలు.

ఇట్లు

ప్రెసిడెంట్ దసరా ఉత్సవ కమిటీ

చిలువేరు శ్రీనివాస్

చైర్మెన్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్

నకిరేకల్





రామన్నపేట మండలం కుంకుడుపాముల గ్రామానికి చెందిన వరకాల సాయి సిద్ధార్థ అనే బీటెక్ విద్యార్థికి ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆర్థిక సహాయం అందించారుగండిమైసమ్మ లోని హితం కళాశాలలో బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న సాయి సిద్ధార్థ ఆర్థిక ఇబ్బందుల కారణంగా కళాశాల ఫీజు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, విద్యార్థిని తన నివాసానికి పిలిపించి, రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తనను సంప్రదించాలని భరోసా ఇచ్చారు.ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం గారికి విద్యార్థి సాయి సిద్ధార్థతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్

రేపు అనగా తేదీ:22-10-2026 గురువారం రోజున నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న

స్థానిక శాసనసభ్యులు

గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు

పర్యటన వివరములు

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం హాలియా

నూతన గ్రామపంచాయతీ భవనము ప్రారంభోత్సవం - కొత్తపల్లి

శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం పరిశీలన పేరూరు

ఈ కార్యక్రమాలకు నియోజకవర్గ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,వార్డ్ మెంబర్లు,ఉప సర్పంచ్లు,సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,ప్రజాప్రతినిధులు,మండల నాయకులు మరియు పట్టణ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కాగలరు

ఇట్లు

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్

నాగార్జునసాగర్



## సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం,

విధి నిర్వహణలో తమ ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

సందర్భంగా వారికి ఇవే మా ఘన నివాళులు అర్పిస్తున్నాము

మీ

కట్టెబోయిన అనిల్ కుమార్

ఏకే ఫౌండేషన్ చైర్మన్ హైకోర్టు న్యాయవాదిలి

నాగార్జునసాగర్ నియోజకవర్గం



# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

## రాక్ హిల్స్ కాలనీలో అంగరంగ వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

### అధ్యక్షుడు ఐతగోని సైదులు గౌడ్ నాయకత్వంలో కన్నులపండువగా అమ్మవారి శోభాయాత్ర -- కోలాటాలతో మార్మోగిన కాలనీ వీధులు





**నల్లగొండ, సెప్టెంబర్ 21( అన్వేషనేత్రం )**

నల్లగొండ పట్టణంలోని రాక్ హిల్స్ కాలనీ, రోడ్ నంబర్ 6లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించగా, మహిళల కోలాట ప్రదర్శనలు, భక్తుల నామస్మరణతో కాలనీ వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అధ్యక్షుడు ఐతగోని సైదులు గౌడ్ నాయకత్వంలో సాగిన అమ్మవారి శోభాయాత్ర భక్తులకు కనులపండువగా నిలిచింది. ప్రధాన కార్యదర్శి చిగుళ్ళ అంజయ్య, మండపం ఇన్‌చార్జి కే. శ్రీను ఆధ్వర్యంలో కార్యక్రమ ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధమైన కోలాట ప్రదర్శనలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కోలాట కళాకారిణుల ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారులు, మహిళలు, యువకులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి శోభాయాత్రను విజయవంతం చేశారు. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణతో పరిసర ప్రాంతమంతా భక్తిమయంగా మారింది. ఈ కార్యక్రమంలో జయశంకర్, అంజిరెడ్డి, ఎస్. హరి, దయాకర్ రెడ్డి, కే. రామకృష్ణ, విజయ్, నరేందర్, శ్రీనివాస్, ఆంజనేయులు, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, చిన్నారులు, కాలనీవాసులు, కోలాట కళాకారులు ఉత్సవాల్లో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. భక్తి, సంప్రదాయం, ఐకమత్యానికి ప్రతీకగా నిలిచిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కాలనీవాసుల సమిష్టి సహకారంతో విజయవంతంగా ముగిశాయి. అధ్యక్షుడు ఐతగోని సైదులు గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన అమ్మవారి శోభాయాత్రతో రాక్ హిల్స్ కాలనీలో పండుగ సందడి నెలకొని, భక్తులందరిలో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.

## విధి నిర్వహణలో నల్లగొండ జిల్లాలో 15 మంది పోలీసుల ప్రాణత్యాగం:కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**నల్లగొండ, అక్టోబరు 21(అన్వేషనేత్రం):**










పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. దేశ రక్షణతోపాటు ప్రజల ప్రాణాలు, ఆస్తుల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ శరత్‌చంద్ర పవార్, అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు అధికారులు స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు కీలకమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ధైర్యసాహసాలు, కర్తవ్యనిష్ఠ, అంకితభావం అందరికీ ఆదర్శమన్నారు. నేరాల నియంత్రణ, మహిళలు, బాలల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, అంతర్జాల నేరాలపై అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మాట్లాడుతూ పోలీసు విధి కేవలం ఉద్యోగం కాదని, ప్రజల పట్ల బాధ్యత, దేశం పట్ల నిబద్ధతతో కూడిన పవిత్ర కర్తవ్యమని అన్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్‌లోని హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో చైనా సైనికుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పది మంది కేంద్ర రిజర్వు పోలీసు దళం సిబ్బంది వీరమరణానికి గుర్తుగా ఏటా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. నల్లగొండ జిల్లాలో ఇప్పటివరకు విధి నిర్వహణలో 15 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ప్రాణత్యాగం చేశారని తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధి నిర్వహణలో 154 మంది పోలీసు అధికారులు, సిబ్బంది అమరులయ్యారని వెల్లడించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసుల సేవలను ఎప్పటికీ మరచిపోలేమని, వారి త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

అనంతరం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరులందరికీ అధికారులు ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు గౌరవాభివందనాలు తెలియజేశారు. అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజల భద్రత, సమాజ శ్రేయస్సు కోసం నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీ కె. శివరాం రెడ్డి, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తొర్రూరులో ఘనంగా రావణ దహన కార్యక్రమం..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దసరా వేడుకలు.. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారిని గజమాలతో సత్కరించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు..




తొర్రూరు పట్టణంలోని ఎతరాజరావు గారి పార్కులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకొని రావణ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి గారు హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం కార్యక్రమ నిర్వహణకు సహకరించిన దాతలను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు శాలువాలతో సత్కరించి అభినందించారు. అలాగే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను అభినందించారు. దసరా వేడుకల్లో భాగంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు రావణుడి దిష్టిబొమ్మకు నిప్పంటించి రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. రావణ దహనం ద్వారా అధర్మంపై ధర్మం, చెడుపై మంచి ఎప్పటికైనా విజయం సాధిస్తాయనే సందేశాన్ని ప్రజలకు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సత్యం, ధర్మం, న్యాయం అనే మార్గాల్లో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రావణ దహన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## వైభవంగా ఆర్య సమాజ్ ధ్వజారోహణ శోభాయాత్ర

### మేయర్ బుర్రి చైతన్య, శ్రీనివాస్‌రెడ్డి

**నల్లగొండ, సెప్టెంబర్ 21 ( అన్వేషనేత్రం):**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని షేర్ బంగ్లా ఆర్య సమాజ్ ఆవరణలో పర్వయజ్ఞం, ఆయుధ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య, శ్రీనివాస్‌రెడ్డి దంపతులు, శోభాయాత్ర ధ్వజాధికారి బండ భిక్షంరెడ్డి, లక్ష్మి దంపతులు, ఆర్య సమాజ్ చైర్మన్ బోయినపల్లి కృష్ణారెడ్డి పాల్గొని యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడుస్తూ సత్యం, న్యాయం, ఐక్యతకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. ఇలాంటి పండుగలు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతోపాటు సమాజంలో ఆధ్యాత్మిక భావనలను పెంపొందిస్తాయని తెలిపారు.




అనంతరం నిర్వహించిన ధ్వజారోహణ శోభాయాత్ర ఉత్సాహంగా సాగింది. కర్రసాము ప్రదర్శనలు, మేళతాళాలు, డప్పుల మోత నడుమ సాగిన ఊరేగింపు షేర్ బంగ్లా చౌరస్తా మీదుగా క్లాక్‌టవర్ చేరుకుని, అక్కడి నుంచి ఆర్య సమాజ్‌కు చేరుకుంది. కార్యక్రమంలో ఆర్య సమాజ్ కార్యవర్గ సభ్యులు కంది సూర్యనారాయణ, రామ్మోహన్, శంకరయ్య, లక్ష్మీ నర్సు, కోశాధికారి రవి ప్రసాద్‌రావు, బండ వెంకట్ నరసింహారెడ్డి, యాట జయప్రద, భాస్కర్‌రావు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ అమరవీరుల స్మృతిలో

శాంతి కోసమే తన శ్వాసనర్పించి,
సమాజ రక్షణే తన ఊపిరిగా మలచి,
నిత్యం జాతి సేవలో నిలచిన ధీరులకు
వందనములు మన పోలీస్ అమరవీరులకు
చీకటిని తరిమి వెలుగులు పంచే ప్రాణత్యాగం,
దేశ భద్రతకై వారు చేసిన వీర ప్రయాణం
కన్నీటి తెర వెనుక దాగున్న ఆ వెలుగుల దీపాలు
ఎన్నటికీ చెరగని త్యాగాల మధుర జ్ఞాపకాలు
మీ ధైర్య సాహసాలు సమాజానికి ఎప్పుడూ స్ఫూర్తి,
పోలీస్ అమరవీరుల త్యాగాలకు జోహార్లు మీరే మా సమాజానికి ఘన కీర్తి అందుకోండి ఘన నివాళులు
మీ
చింత నిర్మలా రేడ్డి తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు






## రామగిరి రామాలయంలో వైభవంగా విజయదశమి వేడుకలు

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతుల ప్రత్యేక పూజలు

**నల్లగొండ, సెప్టెంబర్ 21 (అన్వేషనేత్రం):**

నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో నల్లగొండ నగరపాలక సంస్థ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. జమ్మి పూజ అనంతరం దసరా వేడుకలు ప్రారంభమయ్యాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు



మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. హిందూ సంప్రదాయంలో జమ్మి పూజకు విశిష్ట ప్రాధాన్యం ఉందని, ఏటా భక్తిశ్రద్ధలతో ఈ పూజను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. పండుగలు ప్రజల మధ్య సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించడంతోపాటు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నల్లగొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కార్పొరేటర్ అబ్బగోని కవిత రమేష్ గౌడ్, పలువురు కార్పొరేటర్లు, భక్తులు పాల్గొన్నారు.

మర్రిగూడలోనూ సందడి

నల్లగొండ పట్టణంలోని 13వ డివిజన్ మర్రిగూడలోనూ దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ మాజీ జడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# కేవలం వినోదం కోసం ఆడతా: ట్రావిస్ హెడ్

ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ క్రీజులోకి వచ్చాడంటే చాలు బౌలర్లకు నరకమే. ప్రతి బంతిని బౌండరీ దాటించడమే ధ్యేయంగా ఆడే ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ గురించి ప్రపంచ క్రికెట్‌లో ఒక అపోహ ఉంది. హెడ్ కేవలం రిస్క్ తీసుకుంటూ, ఎంజాయ్ చేయడానికి మాత్రమే బ్యాటింగ్ చేస్తాడని అందరూ అనుకుంటారు. అయితే ఈ ప్రచారంపై హెడ్ స్పందిస్తూ.. "ప్రజలు నా గురించి అనుకునే దానికి, నేను నిజంగా చేసే దానికి చాలా తేడా ఉంటుంది. అది చూసి నాకు నవ్వొస్తుంది. నేను ఆడే ప్రతీ షాట్ వెనుక పక్కా లెక్కలు ఉంటాయి. నేను చాలా లో-రిస్క్ ఆప్షన్లనే ఎంచుకుంటాను" అని స్పష్టం చేశాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌కు ముందు రోజు రాత్రి ట్రావిస్ హెడ్‌కు అస్సలు నిద్రపట్టలేదట. కారణం.. బంగ్లాదేశ్ ఫాస్ట్ బౌలర్ల రిలీజ్ పాయింట్లు, లోడ్-అప్‌లపై అతనికి పూర్తి స్పష్టత లేకపోవడమే. మ్యాచ్ ప్రారంభానికి ముందు గ్రౌండ్ చుట్టూ వాకింగ్ చేస్తూ బంగ్లాదేశ్ పేసర్లు వార్మప్ అయ్యే సమయంలో వారి బౌలింగ్ యాక్షన్లను నిశితంగా పరిశీలించాడు. మైదానంలోకి దిగే ముందే ప్రత్యర్థుల ప్రతి మూవ్‌మెంట్‌ను పసిగట్టడం హెడ్ ప్రిపరేషన్‌లో ఒక భాగం. మిగతా బ్యాటర్లలా గంటల తరబడి నెట్స్‌లో గడపడం హెడ్‌కు పెద్దగా నచ్చదు. ప్రత్యర్థి బౌలర్ల వీడియోల కంటే, యూట్యూబ్‌లో తాను గతంలో ఆడిన అత్యుత్తమ ఇన్నింగ్స్‌లను చూడటానికే అతను ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాడు. "నేను యూట్యూబ్‌లో నా పాత ఇన్నింగ్స్‌లు చూస్తాను. అది నాకు మంచి కాన్ఫిడెన్స్‌ను ఇస్తుంది. అంతేకాకుండా, నెట్స్‌లో ఆడేటప్పుడు ప్రశాంతతను కోరుకుంటా. ఎవరైనా నా ఏకాగ్రతను దెబ్బతీస్తే నాకు కోపం వస్తుంది" అని హెడ్ పేర్కొన్నాడు. సౌతాఫ్రికాలోని వికెట్లు నెమ్మదిగా ఉండే అవకాశం ఉండటంతో, పిచ్ పరిస్థితులకు తగ్గట్లుగా తన క్రీజ్ పొజిషన్‌ను మార్చుకున్నట్లు తెలిపాడు. గత 12 ఏళ్ల కెరీర్‌లో ఎప్పుడూ లేని విధంగా క్రీజ్ వెలుపలికి వచ్చి ఆడటం ప్రాక్టీస్ చేశాడు. బంతి స్టంప్స్‌ను తాకకుండా జాగ్రత్త పడటానికే ఈ మార్పు చేసుకున్నట్లు వెల్లడించాడు. రాబోయే సౌతాఫ్రికా టెస్టు సిరీస్ అత్యంత కఠినంగా ఉండబోతోందని, దానిని ఎదుర్కొనేందుకు తాను పూర్తిస్థాయిలో సిద్ధమయ్యానని ధీమా వ్యక్తం చేశాడు.









## జేస్కే ఫ్యామిలీలోకి చేరిన కీరన్ పొలార్డ్

ఐపిఎల్ చరిత్రలో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కేకు)కు ఎన్నోసార్లు చుక్కలు చూపించిన ముంబై ఇండియన్స్ లెజెండ్, వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ ఎట్టకేలకు పసుపు జెర్సీ ధరించబోతున్నాడు. ఎస్ఏ20 2027 వేలంలో సీఎస్కే ఫ్రాంఛైజీ జట్టు అయిన జోహెన్నెస్‌బర్గ్ సూపర్ కింగ్స్ (జేఎస్కే) ఇతడిని సుమారు రూ.87.38 లక్షల బేస్ ప్రైస్‌కు కొనుగోలు చేసింది. 2010 ఐపీఎల్ వేలం నుంచి పొలార్డ్‌ను జట్టులోకి తీసుకోవాలని కలలు కంటున్న సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీకి 16 ఏళ్ల తర్వాత ఈ అవకాశం దక్కింది. ముంబై ఇండియన్స్ సిస్టర్ ఫ్రాంచైజీ అయిన ఎంఐ కేప్‌టౌన్ 2026 సీజన్ ముగిసిన తర్వాత పొలార్డ్‌ను జట్టు నుంచి రిలీజ్ చేయడంతో అతడు వేలానికి వచ్చాడు. 2010లో జరిగిన ఐపీఎల్ వేలంలో పొలార్డ్ కోసం సీఎస్కే, ఎంఐ, ఆర్సీబీ, కేకేఆర్ పోటీపడి గరిష్టంగా వి750,000 వేలం వేశాయి.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




# గీతా ఆర్ట్స్‌లో మెగా స్టార్ 'రౌడీ అల్లుడు' 35 ఇయర్స్ సెలెబ్రేషన్స్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో 'రౌడీ అల్లుడు' చిత్రానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. తెలుగు సినిమా చరిత్రలోనే చిరస్మరణీయమైన కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లలో ఒకటైన ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించిన సంగతి తెలిసిందే. 'రౌడీ అల్లుడు' 35 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గీతా ఆర్ట్స్ సంస్థలో ప్రత్యేకంగా వేడుకల్ని నిర్వహించారు. 1991లో విడుదలైన 'రౌడీ అల్లుడు' చిరంజీవి కామెడీ టైమింగ్, స్టైల్, స్వాగ్, డ్యాన్స్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచింది. ఆయన ద్విపాత్రాభినయం, చిత్రంలోని ఆసక్తికరమైన కథనం, గుర్తుండిపోయే సంగీతం కలసి 'రౌడీ అల్లుడు' ప్రేక్షకుల అభిమాన చిత్రంగా నిలిచిపోయింది. కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో సత్యానంద్ రచనతో రూపొందిన ఈ చిత్రం తెలుగు సినిమా చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలుపుకుంది. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మించిన ఈ చిత్రంలో శోభన, దివ్య భారతి నటించగా.. బప్పి లహిరి సంగీతం అందించారు. ఇలాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలెన్నో అందించడంలో గీతా ఆర్ట్స్ తెలుగు సినిమా రంగంలో కీలక పాత్ర పోషించింది. టైం లెస్ క్లాసిక్ చిత్రాల్ని అందించడంలో గీతా ఆర్ట్స్ ఎప్పుడూ ముందుంటుంది. 'రౌడీ అల్లుడు' 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఈ మైలురాయి భారతీయ సినిమాకు ఆ నిర్మాణ సంస్థ అందిస్తున్న నిరంతర సేవకు, మరపురాని సినీ అనుభవాలను అందించడంలో దానికున్న వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తుంది. మూడున్నర దశాబ్దాలు గడిచినా 'రౌడీ అల్లుడు' మెగాస్టార్ చిరంజీవికి ఉన్న అప్రతిహతమైన ఆదరణకు, తెలుగు సినిమా కాలాతీత మాయాజాలానికి నిదర్శనంగా నిలుస్తూనే ఉంది.





## "భగవంతుడు" మూవీ సెకండ్ సింగిల్ 'ఓ యెల్లమ్మ' రిలీజ్

యంగ్ టాలెంటెడ్ హీరో తిరువీర్, యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ ఫరియా అబ్దుల్లా నటిస్తున్న తాజా చిత్రం "భగవంతుడు". ఈ సినిమాలో కన్నడ నటుడు రిషి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రవి పనస ఫిలిం కార్పొరేషన్ (పనస మీడియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్) బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 1గా నిర్మాత రవి కుమార్ పనస నిర్మిస్తున్నారు. విద్యా శ్రీ పనస సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాతో జి.జి. విహారి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. రొమాంటిక్ పీరియడ్ పొలిటికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న "భగవంతుడు" సినిమా త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు "భగవంతుడు" సినిమా నుంచి సెకండ్ సింగిల్ 'ఓ యెల్లమ్మ' పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ పాటను ఎస్. కృష్ణ ప్రసాద్ డివైన్ ట్యూన్ తో కంపోజ్ చేయగా అడ్డుల జంగిరెడ్డి పాడారు. ఈ పాటకు మూవీ డైరెక్టర్ జి.జి.విహారి లిరిక్స్ రాయడం విశేషం.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434